WWW.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక





ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

11-2-2025



**ఫోటోగ్రఫీ భవిష్యత్తు - సాంకేతికత మేళవింపు కీలకం**

సామాజిక మాధ్యమాల్లో ఫోటో ప్రభావం - మేయర్ నీరజ

నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార సభ ఘనవిజయం 07

ఫోటోగ్రఫీ రంగం నిత్య నూతన సాంకేతికతలతో అభివృద్ధి చెందుతూ సామాజిక మాధ్యమాల్లో అత్యంత ప్రభావవంతమైన హస్తకళగా మారిందని మేయర్ పూనకొల్లు నీరజ అన్నారు.

# సామాజిక సేవకు పునరంకితం



- శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ఆదివాసీ సేవలకు ముందుండే విభాగం
- చర్ల మండలంలో పుట్టగొడుగుల పెంపకానికి సాంకేతిక సహాయం
- సరిహద్దు గ్రామాల అభివృద్ధికి సీఆర్పీఎఫ్ ప్రత్యేక ప్రాధాన్యం
- చెన్నాపురం క్యాంప్‌లో వైద్య సేవలు
- సీఆర్పీఎఫ్ కమాండెంట్ సంతోష్ సింగ్ చౌహాన్

06



08

# కొత్తగూడెం జిల్లాలో అక్రమ కట్టడాల తొలగింపు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారులు సోమవారం తెల్లవారుజామున అనుమతుల్లేని అక్రమ కట్టడాలపై మెరుపు చర్య చేపట్టారు. చుంచుపల్లి మండలంలోని సారయ్య కాలనీలో 600 గజాల భూమిలో నిర్మించిన మూడు అక్రమ కట్టడాలను జేసిబీలతో కూల్చివేశారు. కోర్టు పరిధిలో వివాదాస్పదంగా ఉన్న భూమిపై అనుమతులు లేకుండా కొందరు నిర్మాణాలు చేపట్టడంతో, బాధితుల ఫిర్యాదు మేరకు జిల్లా యంత్రాంగం ఈ నిర్ణయం తీసుకుంది.

# ఉద్యోగాల పేరుతో వంచన

## జిల్లా వ్యాప్తంగా సైకో సంపత్ బారిన వందకు పైగా బాధితులు

- ఎండోమెంట్ అధికారుల పేర్లతోనే మోసాలు
- సైకో సంపత్ మోసాల పై మౌనంగా దేవాదాయ శాఖ
- చిన్న కేసుతోనే సరిపెట్టి చేతులు దులుపుకున్న పోలీసులు

కారేపల్లి, మహా

ఉద్యోగాల పేరుతో వంచనకు పాల్పడుతున్న వాంరెడ్డి సంపత్ కుమార్ అలియాస్ సైకో సంపత్ మోసాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా సైకో సంపత్ బాధితులు 100కు పైగా ఉంటారనేది సమాచారం. కారేపల్లి పోలీస్ స్టేషన్లో ఇప్పటికే మోసపోయిన బాధితులు ఆరుగురు దాకా రాతపూర్వకంగా ఫిర్యాదు కూడా చేశారు. చీటింగ్ వ్యవహారాలను, బ్లాక్ మెయిలింగ్ పనులను పోలీసులు ఏమాత్రం పరిగణలోకి తీసుకోకుండా కేవలం ఉద్యోగుల విధులకు ఆటంకం కలిగిస్తున్నారని మాత్రమే కేసు నమోదు చేసి కారేపల్లి పోలీసులు చేతులు దులుపుకోవడంపై అనేక ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

02



## డబ్బు వసూలు చేశాడు

కారేపల్లి లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో తాత్కాలిక ఉద్యోగులుగా పనిచేస్తున్న పూజారి సతీష్, స్వీపర్ సుగుణ వీడియో వాయిస్ లో సైకో సంపత్ కు డబ్బులు ఎలా ఇచ్చారో స్పష్టంగా చెప్పినా ఆ వీడియోలు సోషల్ మీడియాలో హల్చల్ చేసినా ఎండోమెంట్ అధికారులు మాత్రం నోరు మెదపకుండా మౌనంగానే ఉన్నారు. సైకో సంపత్ ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్ కార్యాలయాల పేర్లు చెప్పి ఆ కార్యాలయాల్లో డబ్బులు ఇవ్వాలని మా దగ్గర డబ్బులు వసూలు చేసినట్లు బాధితులు స్పష్టంగా పేర్కొన్నప్పటికీ ఎండోమెంట్ అధికారులు మాత్రం డిపార్ట్మెంట్ పేరు చెబుతున్న సంపత్ పై ఇప్పటి వరకు ఫిర్యాదు చేయలేదు.

FOLLOW: @ANNTELUGU
11-2-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# భద్రాచలం అర్చకుల గంభీర నిరసన

## దాడిని ఖండించిన అర్చకులు

## దోషులకు కఠిన శిక్ష విధించాలని డిమాండ్.



**భద్రాచలం, ఫిబ్రవరి 10, మహా:** చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్ ఇంటిపై జరిగిన దాడి భక్త సమాజాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ఘటనను భద్రాచలం శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి దేవస్థానం అర్చకులు తీవ్రంగా ఖండించారు. దేవాలయ వ్యవస్థను కాపాడాల్సిన బాధ్యత ఉన్న సమయంలో అర్చకులపై దాడులు జరగడం సమాజానికి కలంకమని పేర్కొన్నారు. అర్చకులపై దాడిని సిగ్గుచేటుగా అభివర్ణించిన వారు, దోషులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భక్తుల విశ్వాసానికి నిలయమైన ఆలయ అర్చకుల భద్రతకు తగిన చర్యలు తీసుకోవాలని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన నియమావళిని అమలు చేయాలని కోరారు. అర్చకులు ప్రజల ఆధ్యాత్మిక అభివృద్ధికి కీలక భద్రగోపురమని, వారిపై దాడులు జరిగితే అది ధార్మికతపై దాడి చేసినట్లేనని మండిపడ్డారు. భద్రాచలం అర్చకులు మాట్లాడుతూ, "ఇది ఒక అర్చకుడిపై జరిగిన దాడి మాత్రమే కాదు, భక్త సమాజం నమ్మకాలను దెబ్బతీసే చర్య. ఇటువంటి ఘటనలు మరొకటి జరగకుండా ప్రభుత్వం తక్షణమే కఠిన నిర్ణయాలు తీసుకోవాలి. ఆలయ సేవలో నిమగ్నమైన అర్చకుల భద్రతకు ప్రత్యేక నిబంధనలు రూపొందించాలి," అని అన్నారు. దేవస్థానం అర్చకులు, భక్త సంఘాలు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని, నిందితులను కఠినంగా శిక్షించేందుకు చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని కోరారు. అర్చకుల హక్కులను పరిరక్షించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్తులో గంభీర పరిణామాలు చోటు చేసుకోవచ్చని హెచ్చరించారు.

## విద్యార్థుల ఆలోచనలు సృజనాత్మకంగా ఉండాలి

**కారేపల్లి, ఫిబ్రవరి 10, మహా:** విద్యార్థుల ఆలోచనలు సృజనాత్మకంగా ఉండాలని ఎయిర్‌పోర్ట్ ఆథారిటీ ఆఫ్ ఇండియా అసిస్టెంట్ జనరల్ మేనేజర్ గంగావత్ వెంకన్న ఆకాంక్షించారు. సోమవారం కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి ఆశ్రమ పాఠశాలలో ఐటీడీఏ వైరా డివిజన్‌లోని 4 పాఠశాలల పదోతరగతి విద్యార్థులకు మోటివేషన్ తరగతులను నిర్వహించారు. వీటిని ఏటీడీవో ఎస్‌కే. జహిరుద్దీన్ ప్రారంభించారు. విద్యార్థులకు ఒకలక్ష్యం ఉండాలని దానికి అనుగుణంగా ప్రణాళికబద్ధంగా చదవాలని ఏఏఐ ఏజీఎం గంగావత్ వెంకన్న అన్నారు. చదువుకు పేదరికం అడ్డుకాదని దానికి తానే ఉదహరణ అని అన్నారు. పేదరికం నుండి ఏయిర్‌పోర్టులో ఉన్నత ఉద్యోగం ఎదిగానన్నారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగి దేశానికి సేవచేయాలని దృక్పధం ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో హెచ్‌ఎంలు జీ.నాగరాజు, ఎన్.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు జీ.శ్రీనివాసరావు, ఎం.బావుసింగ్, గోపి, జీ.సక్రాం, జీ.రవి, రాములు, అజ్మీర సోమ్లా, ఎం.శివ, వీరన్న, కిషోర్‌రెడ్డి. బి.రాందాస్, ఎం. తిరుమల తదితరులు పాల్గొన్నారు.



## ఆటో బోల్తా ముగ్గురు విద్యార్థులకు తీవ్రగాయాలు



**కారేపల్లి, ఫిబ్రవరి 10, మహా:** స్కూల్ ఆటో బోల్తా పడి ముగ్గురు విద్యార్థులకు తీవ్రగాయాల్కైన ఘటనకారేపల్లి మండలం ఎర్రబోడు సమీపంలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... మేకలతండాకు చెందిన ఆకాష్ తన ఆటో ద్వారా మాణిక్యారం(గుడితండా), ఎర్రబోడు గ్రామాలకు చెందిన 12 మంది విద్యార్థులను కారేపల్లిలోని ఓ ప్రయివేటు స్కూల్ తీసుకవెళ్ళి తీసుకవస్తుంటాడు. ఈక్రమంలో సోమవారం బడి విడిచిన అనంతరం తన ఆటోలు విద్యార్థులకు తీసుకవెళ్తున్నాడు. ఎర్రబోడు దాటిన అనంతరం ఆటో అదుపుతప్పి రోడ్డు పక్కకు దూసుకెళ్ళి బోల్తా పడిరడి. ఈ ప్రమాదంలో మాణిక్యారం(గుడితండా)కు చెందిన ముగ్గురు విద్యార్థులకు తీవ్రగాయాలు కాగా మిగితా వారికి స్వల్పగాయాల్కైనాయి. యువన్‌సింగ్ నాయక్‌కు రెండు కాళ్లు విరగా, వైష్ణవి నడుముకు, విఘ్నేష్ కంటి వద్ద తీవ్రగాయాల్కైనాయి. బాధితుల పిర్యాదు మేరకు కారేపల్లి ఎస్సై ఎన్.రాజారాం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కరెంటు స్తంభాన్ని ఢీ కొట్టిన ట్రాక్టర్ డ్రైవర్ మృతి






**ఎర్రుపాలెం, ఫిబ్రవరి 10 మహా:** ఎర్రుపాలెం మండల పరిధిలోని మీన వోలు బ్రిడ్జి సమీపంలో ఉదయం 6 గంటల సమయంలో ట్రాక్టర్ డ్రైవ్ చేస్తూడగా అదుపుతప్పి కరెంటు స్తం భాన్ని ఢీ కొట్టిన ట్రాక్టర్, అక్కడికక్కడే మృతి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఉద్యోగాల పేరుతో వంచన....

- జిల్లా వ్యాప్తంగా సైకో సంపత్ బారిన వందకు పైగా బాధితులు..
- ఎండోమెంట్ అధికారుల పేర్లతోనే మోసాలు
- సైకో సంపత్ మోసాల పై మౌనంగా దేవాదాయ శాఖ
- చిన్న కేసుతోనే సరిపెట్టి చేతులు దులుపుకున్న పోలీసులు





**కారేపల్లి, ఫిబ్రవరి 10, మహా:** ఉద్యోగాల పేరుతో వంచనకు పాల్పడుతున్న వాసిరెడ్డి సంపత్ కుమార్ అలియాస్ సైకో సంపత్ మోసాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా సైకో సంపత్ బాధితులు 100కు పైగా ఉంటారనేది సమాచారం. కారేపల్లి పోలీస్ స్టేషన్లో ఇప్పటికే మోసపోయిన బాధితులు ఆరుగురు దాకా రాతపూర్వకంగా ఫిర్యాదు కూడా చేశారు. చీటింగ్ వ్యవహారాలను, బ్లాక్ మెయిలింగ్ పనులను పోలీసులు ఏమాత్రం పరిగణలోకి తీసుకోకుండా కేవలం ఉద్యోగుల విధులకు ఆటంకం కలిగిస్తున్నారని మాత్రమే కేసు నమోదు చేసి కారేపల్లి పోలీసులు చేతులు దులుపుకోవడంపై అనేక ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**ఎండోమెంట్ అధికారుల పేర్లు చెప్పి డబ్బు వసూలు చేశాడు...**

కారేపల్లి లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో తాత్కాలిక ఉద్యోగులుగా పనిచేస్తున్న పూజారి సతీష్, స్వీపర్ సుగుణ వీడియో వాయిస్ లో సైకో సంపత్ కు డబ్బులు ఎలా ఇచ్చారో స్పష్టంగా చెప్పినా ఆ వీడియోలు సోషల్ మీడియాలో హల్చల్ చేసినా ఎండోమెంట్ అధికారులు మాత్రం నోరు మెదపకుండా మౌనంగానే ఉన్నారు. సైకో సంపత్ ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్ కార్యాలయాల పేర్లు చెప్పి ఆ కార్యాలయాల్లో డబ్బులు ఇవ్వాలని మా దగ్గర డబ్బులు వసూలు చేసినట్లు బాధితులు స్పష్టంగా పేర్కొన్నప్పటికీ ఎండోమెంట్ అధికారులు మాత్రం డిపార్ట్మెంట్ పేరు చెబుతున్న సంపత్ పై ఇప్పటి వరకు ఫిర్యాదు చేయలేదు. దేవాదాయ శాఖ అధికారులు మౌనంగా ఉంటున్నారంటే సైకో సంపత్ అక్రమాల్లో వారి భాగస్వామ్యం కూడా ఉండి ఉంటుందనే ఆరోపణలు ఉన్నాయి.

**డీసీ శ్రీకాంత్ తో సైకో సంపత్ సంబంధాలు....**

వరంగల్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ గా నెల రోజుల క్రితం వరకు పనిచేసిన శ్రీకాంత్ రావు కు కారేపల్లికి చెందిన సైకో సంపత్ కు వున్న అనుబంధం ఖమ్మం జిల్లా వ్యాప్తంగా దేవాదాయ శాఖ సిబ్బంది అందరికీ తెలుసు. ఏ పని పాట లేకుండా జులాయిగా తిరిగే వాసిరెడ్డి సంపత్ కు దేవాదాయ శాఖ లో ఉన్నతాధికారిగా ఉన్న డిసికి ఏర్పడిన స్నేహం పై రకరకాలుగా చెప్పుకున్నారు. డిసి శ్రీకాంతరావు ప్రమేయంతోనే సంపత్ ఉద్యోగాల పేరుతో వసూళ్లకు పాల్పడ్డాడనే ఆరోపణలు కూడా ఉన్నాయి. వరంగల్ డీసీ శ్రీకాంత్ రావు పై ఎండోమెంట్లో పనిచేసే ఇద్దరు మహిళలు ఫిర్యాదు చేయడంతో మహిళలను వేధిస్తున్నాడని ఆరోపణలతో బదిలీ చేసి విచారణ కూడా చేస్తున్నారు. ఇలాంటి వేధింపులలో సైకో సంపత్ పాత్ర కూడా ఉందని కారేపల్లి సంత గుడిలో పనిచేస్తున్న ఇద్దరు దళిత గిరిజన ఎండోమెంట్ ఉద్యోగులు చేసిన ఫిర్యాదుతోనే స్పష్టం అవుతుంది. ఆ అధికారి అండదండల తోనే దేవాదాయ శాఖలో ఉద్యోగులపై ఫిర్యాదులు చేయడం బ్లాక్ మెయిల్ చేయడం మొదలుపెట్టాడు.

## ఆరు గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలి



**కారేపల్లి ఫిబ్రవరి 10,మహా:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన ఆరు గ్యారంటీలను తక్షణమే అమ్ములు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 16న, హైదరాబాద్ ఓంకార్ భవనంలో సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని కోరుతు ఈరోజు కారేపల్లి మండల కేంద్రంలో సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ సమావేశంలో ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో శివనాయక్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి 16 నెలల కాలంలో ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను ఏ ఒక్కటి అమలు చేయలేదని. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ చేస్తూ అనేక మంది విప్లవకారుల మీద ప్రజా ఉద్యమ నాయకుల మీద అక్రమ కేసులు పెట్టి జైలునిర్బంధాలను మరో ఎమర్జెన్సీని విధించే విధంగా కాంగ్రెస్ పరిపాలన కొనసాగుతుందని అన్నారు. కాంగ్రెస్ తన ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఏ వాగ్దానం ఇంతవరకు అమలు చేయకపోవడం శోచనీయమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జర్పల రాంసింగ్, అజ్మీరా అశోక్, అజ్మీరా సక్రం, గుగులోత్ హనుమా పాల్గొన్నారు.

## అశ్వారావుపేటలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు సందడి



**అశ్వారావుపేట, ఫిబ్రవరి 10, మహా:** అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పార్టీ శ్రేణుల్లో జోష్ నింపుతున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా పర్యటిస్తూ, వివిధ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. సోమవారం ఆయన అశ్వారావుపేట పట్టణ పరిధిలో పలు శుభకార్యక్రమాలకు హాజరయ్యారు. ఎన్‌టీవీ రిపోర్టర్ తోకల హరీష్ సోదరుని కుమార్తె వాసవి నూతన వస్త్ర బహుకరణ వేడుకలో పాల్గొని ఆశీర్వదించారు. తదుపరి, ఇటీవల ప్రమాదానికి గురైన వెలుగు రిపోర్టర్ నాగబాబు కుమారుడిని పరామర్శించేందుకు ఆయన నివాసానికి వెళ్లారు. కుటుంబ సభ్యులను కలిసి బాలుడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంపిపి జల్లిపల్లి శ్రీరామ్ మూర్తి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు సంక ప్రసాద్, టౌన్ బిఆర్ఎస్ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ, జజ్జువరపు శ్రీరామ్ మూర్తి, తాళం సూరి, తగరం హరి, అమీర్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ధంసాలపూరం బ్రిడ్జి వద్ద ప్రమాదాల నియంత్రణకు చర్యలు




**ఖమ్మం, ఫిబ్రవరి 10, మహా:**మ్మం నగర శివారులోని ధంసాలపూరం బ్రిడ్జి వద్ద తరచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు ఖానాపురం హవేలీ, ట్రాఫిక్ పోలీసులు ఆర్అండ్‌బీ అధికారులతో కలిసి సోమవారం బ్రిడ్జిని సందర్శించారు. ప్రమాదాల కారణాలను విశ్లేషించి, నివారణ చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. ధంసాలపూరం బ్రిడ్జి పై ప్రమాద సూచిక బోర్డులు, రంబుల్ స్ట్రిప్స్, స్పీడ్ లిమిట్ బోర్డులు, డీప్ కర్వ్ బోర్డులు ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. వేగాన్ని నియంత్రించడంతో పాటు ప్రమాదాలను తగ్గించేలా చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ పోలీసులు ఆర్అండ్‌బీ అధికారులకు సూచించారు.

## ఫోటో, వీడియో గ్రాఫర్స్ జిల్లా అధ్యక్షుడుకు ఘన సన్మానం



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 10 మహా:** ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మారగాని వెంకట్ ను సంఘం మండల బాధ్యులు ఘనంగా సన్మానించారు. సోమవారం ప్రమాణాస్వీకారం కార్యక్రమంలో పాల్గొని ఘన సన్మానం చేశారు. మండలం లోని ఫోటో గ్రాఫర్స్ తరుపున కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రమాదాలకు కేంద్రంగా వినాయకపురం రైస్ మిల్లు

ధాన్యం నిల్వలతో రహదారి ఆక్రమణ- **పొంచి ఉన్న పెనుప్రమాదం**

**రహదారి పరిధిలో ఉన్న ధాన్యం నిల్వలను వెంటనే తొలగించాలి**

**కరెంట్ తీగల కింద నిల్వ చేయడం నిలిపివేయాలి**

ప్రజల భద్రత కోసం మిల్లు యాజమాన్యంపై **కఠిన చర్యలు తీసుకోవాలి**

**అశ్వారావుపేట, ఫిబ్రవరి 10, మహా:** అశ్వారావుపేట మండలం వినాయకపురం గ్రామంలోని రైస్ మిల్లు ప్రమాదాలకు కేంద్రంగా మారింది. వేల టన్నుల ధాన్యం బస్తాలను రహదారి పక్కనే నిల్వ చేయడం, లారీలు, ట్రాక్టర్లు రోడ్డుపైనే నిలిపివేయడం వల్ల వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. అంతేకాదు, రహదారి పక్కనే ఉన్న కరెంట్ తీగల కింద ధాన్యాన్ని నిల్వ చేయడం మరింత ప్రమాదకరంగా మారింది. గతంలో ఇదే మిల్లో అగ్ని ప్రమాదం జరిగినప్పటికీ, పాఠం నేర్చుకోకుండా నిర్లక్ష్యపు చర్యలు కొనసాగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### కరెంట్ తీగల కింద నిల్వలు - చెలరేగే మంటలకు వేదిక కావొచ్చా?

ధాన్యం నిల్వలను కరెంట్ స్తంభాల మధ్య, తీగల కింద ఉంచడం అత్యంత ప్రమాదకరం. చిన్న పొరపాటే పెద్ద ప్రమాదానికి దారితీసే అవకాశం ఉంది. ఒకవేళ తీగలు తెగిపడితే లేదా షార్ట్ సర్క్యూట్ అయినా, నిమిషాల్లో మంటలు చెలరేగే ప్రమాదం ఉంది. గతంలో జరిగిన అగ్ని ప్రమాదం నుంచి బుద్ధి పొందకుండా మిల్లు యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### రెండు పెట్రోల్ బంకుల మధ్య మిల్లు - పెరుగుతున్న భయాలు

ఈ మిల్లు రెండు పెట్రోల్ బంకుల మధ్యలో ఉంది. రహదారి పక్కనే నిల్వ చేసిన ధాన్యంలో అగ్ని ప్రమాదం జరిగితే, మంటలు చుట్టుపక్కల వ్యాపించి పెట్రోల్ బంకులను తాకే ప్రమాదం ఉంది. అప్పుడు దాని ప్రభావం ఊహించలేనంత భారీగా ఉంటుందనే భయం ప్రజల్లో నెలకొంది.

### అధికారుల వైఖరిపై తీవ్ర అసంతృప్తి

ఇప్పటికే ప్రమాద సూచనలు కనిపిస్తున్నా, అధికారులు చేతులు ముడుచుకుని కూర్చోవడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తిని కలిగిస్తోంది. రహదారి ఆక్రమణ తొలగించడం, కరెంట్ తీగల కింద నిల్వలను వెంటనే తొలగించడం వంటి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. సంబంధిత శాఖలు ఇప్పటికైనా స్పందించి తగిన చర్యలు తీసుకోకపోతే, ప్రజలు ఆందోళన చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నారు.

### ప్రజల ప్రాణాలకు రక్షణ అవసరం

వ్యాపార దాహం కోసం ప్రజల ప్రాణాలను ప్రమాదంలో పెట్టడం ఎంతవరకు సమంజసం? అధికారుల నిర్లక్ష్యం వల్ల ఊహించని విధంగా ప్రాణ, ఆస్తి నష్టాలు సంభవించే అవకాశముంది. కాబట్టి, తక్షణ చర్యలు తీసుకొని, భద్రతా ప్రమాణాలు పాటించేలా కఠిన నిబంధనలు అమలు చేయాల్సిన అవసరం ఉంది. అప్పుడే ప్రజలు నిశ్చింతగా జీవించగలరు.

# ప్రజావాణి అర్జీలను పరిష్కరించాలి

| | | | | |
|---|---|---|---|---|
| అధికారులు సమయపాలన పాటించాలి | గైర్హాజరైన అధికారులకు నోటీసులు | అర్జీల పరిశీలన - పెండింగ్ లేకుండా తగు చర్యలు | ప్రజలకు మర్యాద, జవాబుదారీతనంతో సేవలు అందించాలి | జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ |



**ఖమ్మం, ఫిబ్రవరి 10, మహా:** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన అర్జీలను తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్పష్టం చేశారు. సోమవారం ఖమ్మం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి సమావేశంలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, డి.ఆర్.ఓ ఏ. పద్మజ, డి.ఆర్.డి.ఓ సన్యాసయ్య తదితర అధికారులు పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అధికారులందరూ తప్పనిసరిగా ప్రజావాణికి హాజరు కావాలి అని స్పష్టం చేశారు. అనుమతి లేకుండా గైర్హాజరైన అధికారులకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ల అనుమతి లేకుండా జిల్లా అధికారులు హెడ్ క్వార్టర్ వదిలి వెళ్లరాదు అని హితవు పలికారు. సమయపాలన %-% ప్రజలకు సమయానికి సేవలు ప్రజావాణి కార్యక్రమంలో అధికారులు ఉదయం సమయానికి అందుబాటులో ఉండాలని, హైదరాబాద్‌లో సమావేశాలు ఉన్నా ముందుగా జిల్లా యంత్రాంగం అనుమతి తీసుకోవాలని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అధికారులు అందుబాటులో లేని సమయంలో, సీనియర్ అధికారి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రజలతో మర్యాదగా, జవాబుదారీతనంతో ప్రవర్తించాలని సూచించారు.

### పెండింగ్ లేకుండా వెంటనే పరిష్కారం

ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, అనవసర జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రజా సమస్యలను పరిష్కరించాలన్నారు.



### ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

ఖమ్మం పాకబండ బజార్‌కు చెందిన జి. జాన్సీ తన కుమార్తె భవానికి శాశ్వత దృష్టిలోపం ఉందని, 100% వైకల్యంతో సదరం సర్టిఫికెట్ జారీ చేయాలని కోరగా, జిల్లా ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ కు రాసి, పరీక్షించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. బి. వినయ్ కుమార్ వికలాంగుల కోటాలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని కోరగా, మున్సిపల్ కమిషనర్ కు రాస్తూ, అర్హత మేరకు పరిశీలన చేయాలని సూచించారు. డి. నర్సమ్మ గత 50 సంవత్సరాలుగా పోడు భూమిలో వ్యవసాయం చేస్తున్నట్లు, పట్టా పుస్తకం ఇప్పించాలని కోరగా, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కు రాస్తూ తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

### అధికారులకు స్పష్టమైన ఆదేశాలు

ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రభుత్వం నిర్దేశించిన విధంగా సమయానికి అందుబాటులో ఉండాలని, ప్రజల సమస్యలను శ్రద్ధగా విని, తగు పరిష్కారం చూపాలని కలెక్టర్ తేల్చిచెప్పారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎన్. అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## ఆకర్షణీయమైన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి

**ఖమ్మం, ఫిబ్రవరి 10, మహా:** ఖమ్మం నగరంలో వెలుగుమట్ల అర్బన్ పార్క్‌ను ఆకర్షణీయమైన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ తో కలిసి కలెక్టర్ పార్క్‌ను సందర్శించి అభివృద్ధి పనులను సమీక్షించారు.వెలుగుమట్ల అర్బన్ పార్క్‌కు మెయిన్ రోడ్ నుండి అనుసంధానించే రహదారి నిర్మాణాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్, మార్చి 15 నాటికి పూర్తిచేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. రహదారి రెండు వైపులా నిర్మాణ పనులు జరగాలని, పార్క్ ప్రవేశద్వారం (ఆర్చ్) ఆకర్షణీయంగా ఉండేలా ప్రత్యేక డిజైన్ రూపొందించాలని సూచించారు. పర్యాటకులను ఆకర్షించేందుకు అధికంగా సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు చేయాలని, వీటి ద్వారా వెలుగుమట్ల అర్బన్ పార్క్ సామాజిక మాధ్యమాల్లో ప్రాచుర్యం పొందేలా చూడాలని కలెక్టర్ సూచించారు. పార్క్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ,



పర్యాటకులకు విశ్రాంతి, వినోదం కలిగించేలా పలు సౌకర్యాలను కల్పించాలని పేర్కొన్నారు.

## పెండింగ్ వేతనాలను చెల్లించాలి: ఏఐటీయుసి

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 10 మహా:** తెలంగాణ వైద్య విధాన పరిషత్.ఆసుపత్రులలో పనిచేస్తున్న పేషంట్ కేర్, సెక్యూరిటీ, స్వీపర్, సూపర్వైజర్ల మూడు నెలల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని ఎఐటీయూసీ ఖమ్మం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గాదె లక్ష్మీనారాయణ, తోట రామాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నేలకొండపల్లి ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట కార్మికుల తో కలిసి ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు ......ప్రతినెల 1వ తేదీ నాడు ఉద్యోగుల జీతాలు చెల్లిస్తున్నారని ముఖ్యమంత్రి మొదలు మంత్రులందరూ అనునిత్యం చెబుతున్నారని కానీ క్రింది స్థాయిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు మాత్రం నెలలు తరబడి పెండింగ్లో ఉంచుతున్నారని అన్నారు . వాస్తవానికి వీరి జీతం చాలా తక్కువ అయినప్పటికిని ప్రభుత్వం వీరిని పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల నాయకులు మాధవి, వెంకన్న, కాంట్రాక్ట్ ఉద్యోగులు సైదా, కమలమ్మ, సుజాత ,అనిత, వీరకూమరి.తదితరులు పాల్గొన్నారు.




## రక్షిత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం

పెనుబల్లి,ఫిబ్రవరి 10,మహా :మండల పరిదిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముత్తగూడెం, కుప్పెనకుంట్ల విద్యార్ధులకు రక్షిత్ ఫౌండేషన్ ఆధ్వ్యంలో ఫౌండర్ కోట జాన్ ఆధ్వర్యంలో తొమ్మిది,పదో తరగతి విద్యార్ధులకు కెరీర్ గైడెన్స్ పై మోటివేషనల్ స్పీకర్స్ కోట కిషోర్ బాబు,పంజి జైపాల్ విద్యార్థులకు పదవ తరగతి తరువాత వివిధ కోర్సులు,విద్య అవకాశాలు,పదవ తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు అవలంభించలిసిన పద్దతులు,తల్లిదండ్రులు ఉపాధ్యాయులు గొప్పతనం వంటి అంశాలు పై అవగాహన కల్పించడం జరిగింది.అనంతరం పదో తరగతి విద్యార్ధులకు పరీక్ష ప్యాడ్ లు ,పెన్నులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహనరావు మాట్లాడుతూ పదవ తరగతి తరువాత ఏమిటి అనే సందేహంతో ఉన్న ప్రతి విద్యార్థి కి ఒక దిశ నిర్దేశం చేసేలా విద్యార్ధులకు కోర్సులు గురించి తెలియచేయడం ఎంతో ఉపయోగకరంగా ఉంది అని తెలిపినారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన రక్షిత్ ఫౌండేషన్ వారిని అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఫౌండర్ కోట జాన్, ఫౌండేషన్ సభ్యులు కే కే రావు,రవికుమార్,ప్రశాంత్ కుమార్,మల్లిక్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## దహన సంస్కారాల కొరకు ఆర్ధిక సాహాయం అందజేత

**బోనకల్,ఫిబ్రవరి 10,మహా:** కుటుంబాన్ని పోషించే పెద్ద అనారోగ్యంతో మృతి చెందడంతో నాలుగో వార్డు సభ్యులు దహన సంస్కారాల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు.కుటుంబ పెద్ద చనిపోతే ఆ కుటుంబమంతా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు తెలిపారు.సోమవారం మండల పరిధిలోని తూటికుంట్ల గ్రామంలో కుటుంబ యజమాని పగిడిపల్లి వెంకటేశ్వర్లు అనారోగ్యంతో మృతి చెందారు.పేదరికంలో ఉన్న ఆ కుటుంబానికి మానవతా దృక్పథంతో దహన సంస్కారాల నిమిత్తం ఎస్సీ కాలనీ ప్రజలందరూ కలసి మొత్తంగా 12,500 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఆర్థిక సహాయం అందజేసిన వారిలో నాలుగో వార్డ్ ప్రజలు ఉన్నారు.



## విద్యుత్ సరఫరా ఏర్పాటు చేయండి

**కొత్తగూడెం, ఫిబ్రవరి 10, మహా:** లక్ష్మి దేవి పల్లి మండలం లో నివాసం ఉంటున్న మాకు కరెంట్ సౌకర్యం కల్పించాలని కోరుతూ లక్ష్మీదేవి పల్లి మండలం ప్రజలు సోమవారం కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. లక్ష్మీదేవి పల్లి మండలం గట్టు మల్ల గ్రామ పంచాయతీ పరిధిలోని గంగమ్మ కాలనీ చెందిన కొయ్య కమ్యూనిటీకి చెందిన ప్రజలం. మేము గత 15 సంవత్సరాల నుండి గంగమ్మ కాలనీలో నివాసం ఉంటున్నామని, గట్టు మల్ల గ్రామానికి, మా గ్రామానికి మధ్య 3 విద్యుత్ స్తంభాలు అవసరమని, మా పిల్లలకు ఆధార్ కార్డు కోసం ఆధార్ కేంద్రాలకు వెళితే జనన ధ్రువీకరణ పత్రం అడుగుతున్నారని తెలిపారు.

# తగ్గిన మిర్చి ధరలు రైతుల ఆవేదన

## ఖమ్మం మార్కెట్‌కు లక్ష బస్తాల మిర్చి చేరిక

- వ్యాపారుల కుమ్మక్కు -ధరల దిగి రావడంపై అనుమానాలు
- రైతులకు ప్రభుత్వం భరోసా ఇవ్వాలన్న డిమాండ్
- రైతుల ఆశలపై నీళ్లు చల్లిన మార్కెట్ పరిస్థితి

**ఖమ్మం , ఫిబ్రవరి 10, మహా:** ఖమ్మం వ్యవసాయ మార్కెట్ సోమవారం నాడు రికార్డు స్థాయిలో మిర్చి ప్రవాహాన్ని చూసింది. వరుసగా రెండు రోజుల సెలవుల అనంతరం సోమవారం తెల్లవారేసరికి లక్ష బస్తాల మిర్చి మార్కెట్‌కు చేరింది. ఖమ్మం జిల్లా రైతులతో పాటు సూర్యపేట, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, కృష్ణా జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో రైతులు మార్కెట్‌కు వచ్చారు. అయితే, అధిక ఉత్పత్తి కారణంగా ధరలు భారీగా తగ్గిపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడాది ఇదే కాలంలో రూ.23,000 పలికిన మిర్చి, ప్రస్తుతం రూ.14,000 వద్ద పరిమితమైంది.



### రైతుల గిట్టుబాటు కల నెరవేరేదా?

రైతులు తమ కష్టానికి తగిన ఫలితం పొందాలని ఆశించారు. మిర్చి సాగు కోసం పెట్టుబడులు పెరిగాయి. ఎరువులు, కూలీల రేట్లు విపరీతంగా పెరగడం, కాటా రేట్లు, ముఠా కూలీ ఖర్చులు అన్నీ కలిపి రైతులపై భారంగా మారాయి. మార్కెట్‌కి వచ్చి తమ పంటను విక్రయించాలన్నా, కూలీలు, వాహన చార్జీలు పెరిగిపోవడం సమస్యగా మారింది. ఈ క్రమంలో, ఆశించిన ధర లభించకపోవడంతో రైతులు తీవ్ర నిరాశ చెందుతున్నారు.

### ఎగుమతుల మందగమనం -మార్కెట్‌పై ప్రభావం

మిర్చి ధరల క్షీణతకు ప్రధాన కారణం ఎగుమతుల మందగమనమేనని మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు. గతంలో చైనా, శ్రీలంక, థాయ్‌లాండ్ దేశాలకు భారీగా మిర్చి ఎగుమతయ్యేది. అయితే, ఆ దేశాల్లో ఆర్థిక సంక్షోభం, దిగుమతుల తగ్గింపు వల్ల మార్కెట్‌లో నిల్వ పెరిగింది. ఉత్పత్తి పెరిగినప్పటికీ, గిట్టుబాటు ధరలు తగ్గిపోవడం రైతులకు మరో పెద్ద ఎదురుదెబ్బగా మారింది.

### రైతులకు ప్రభుత్వం అండగా నిలవాలి

ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణ జోక్యం చేసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. మిర్చి ధరల నియంత్రణ కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. సాగుదారులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని, మార్కెట్‌లో ధరల నిలితిని పరిశీలించాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

### రైతుల పోరాటం ఉధృతం కానుందా?

ఈ పరిస్థితి రైతులను మరింత ఆందోళనకు గురిచేస్తోంది. రైతుల పోరాటం మరింత తీవ్రరూపం దాల్చే అవకాశముంది. గతంలో మిర్చి ధరల సమస్యల నేపథ్యంలో రైతులు పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులకు న్యాయమైన ధరను నిర్దేశించకపోతే, రైతుల ఆందోళనలు మరింత ఉధృతమయ్యే అవకాశం ఉంది.

### రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

రైతులు ప్రభుత్వానికి పలు డిమాండ్లు చేశారు. మార్కెట్‌లో ధరకే పంట కొనుగోలు చేసే విధానాన్ని తెచ్చేలా చర్యలు తీసుకోవాలని, న్యాయమైన ధర కల్పించే విధంగా పాలసీ రూపొందించాలని కోరుతున్నారు. రైతుల కష్టానికి తగిన ఫలితం దక్కాలంటే, ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రైతుల కోసం పటిష్ఠమైన విధానాలను రూపొందించాలి.

### వ్యాపారుల కుమ్మక్కు - ధరలతో ఆటలాడుతున్నారా?

రైతులు తమ పంటకు తగిన ధర దక్కుతుందన్న నమ్మకంతో మార్కెట్‌కి వచ్చారు. అయితే, మార్కెట్‌యార్డులో వ్యాపారులు కుమ్మక్కై మిర్చిని తక్కువ ధరకు కొనే ప్రయత్నాలు చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. క్వింటాలుకు కనీసం రూ.4,000 %-% రూ.5,000 తక్కువగా ధర నిర్ధారించడం వల్ల రైతులకు భారీ నష్టం వాటిల్లుతోంది. ఈ ధరలతో మిర్చి విక్రయిస్తే పెట్టుబడికైనా సరిపోని పరిస్థితి ఏర్పడింది.

## ఘనంగా ఎస్బిఐటి కళాశాలలో పరీక్షలు



**ఖమ్మం సిటీ, ఫిబ్రవరి 10, మహా:** విద్యార్థుల ప్రతిభను వెలికితీయడంలో విశిష్టమైన భారతీయ ప్రతిభా ఒలంపియాడ్ (ఐబిఓ) సంస్థ 2016 నుంచి ప్రతి సంవత్సరం గణితం, ఇంగ్లీష్, సైన్స్, జనరల్ నాలెడ్జ్, పెయింటింగ్, కంప్యూటర్ సబ్జెక్టుల్లో పోటీ పరీక్షలను నిర్వహిస్తోంది. 2024–25 విద్యా సంవత్సరంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో తొలి స్థాయి పరీక్షలు నిర్వహించగా, దాదాపు 1500 పాఠశాలల నుంచి వేలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు. మొదటి స్థాయిలో విజయం సాధించిన 1500 మంది విద్యార్థులకు రెండో స్థాయి పరీక్షలు ఖమ్మంలోని ఎస్బిఐటీ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా జరిగాయి. ఈ పరీక్షల్లో విజయం సాధించిన విద్యార్థులకు మార్చి 6, 2025న హైదరాబాద్ శ్రీ త్యాగరాయ గాన సభ చిక్కడపల్లి ఆడిటోరియంలో అవార్డుల ప్రధానోత్సవం నిర్వహించనున్నారు. అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేయనున్నట్లు ఐబిఓ డైరెక్టర్ అంతోటి రామకృష్ణ తెలిపారు. రెండు రాష్ట్రాలకు చెందిన రాష్ట్ర స్థాయి పోటీలు ఖమ్మంలో నిర్వహించడాన్ని ఆయన గర్వంగా పేర్కొన్నారు.

## ఏడునూతల సీతమ్మ కీ ఘన నివాళి



**బోనకల్, ఫిబ్రవరి 10, మహా:** మండల పరిధిలోని గోవిందాపురం(ఎల్) గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది ఏడునూతల శ్రీనివాసరావు మాతృమూర్తి సీతమ్మ సోమవారం 11 గంటలకు గోవిందాపురం (ఎల్) గ్రామంలో అనారోగ్యంతో కన్నుమూశారు.సీతమ్మ మృతదేహాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు సందర్శించి పూలమాలతో నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.వారి మృతి అత్యంత బాధాకరం.. వారి జీవితం నేటి తరం బిడ్డలెందరికో స్ఫూర్తి.. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు,యేసుపోగు బాబు,వల్లంకొండ సురేష్ ఇతర గ్రామ సభ్యులు పాల్గొన్నారు.

## నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజావాణి



**ఖమ్మం సిటీ , ఫిబ్రవరి 10, మహా:** నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం ఏసీఎల్‌బీ ఇన్‌చార్జి కమిషనర్ డాక్టర్ పి. శ్రీజ గారి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా ప్రజల నుండి వచ్చిన వినతులను స్వీకరించి, సంబంధిత అధికారులకు పరిష్కార చర్యలు చేపట్టాలని ఆమె ఆదేశించారు. పౌర సమస్యలు పరిష్కారానికి ప్రజావాణి ఒక ప్రధాన వేదికగా నిలవాలని పేర్కొన్న ఆమె, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించేలా అన్ని శాఖల అధికారులు సమష్టిగా వ్యవహరించాలన్నారు. ప్రాధాన్యత ఉన్న ఫిర్యాదులను అదే రోజు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, పలు సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు వేగంగా చేపట్టాలని ఆమె స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

## ఓట్ల తొలిగింపు పై విచారణ



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 10 మహా:** నేలకొండపల్లి మండలం లోని ముజ్జుగూడెం లో ఇరువర్గాల వారు ఓట్ల తొలిగింపు పై సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో విచారణ చేపట్టారు. గ్రామంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు పోటీ పడి...స్థానికంగా ఉన్న వారి ఓట్ల ను తొలిగించాలని పరస్పర ఫిర్యాదులు చేసుకున్నారు. మొత్తం 167 మంది స్థానికంగా ఉండటం లేదని ఇరువర్గాల వారు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు స్థానిక తహశీల్దార్ జె. మాణిక్యరావు సోమవారం విచారణ కు ఆదేశించారు. దీంతో ఇరువర్గాల వారు పెద్ద ఎత్తున రావటంతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఇరువర్గాల వారు ఆరోపణలు... ప్రత్యారోపణల నేపథ్యంలో వివాదంకు దారి తీసింది. దీంతో ఆరుపులు, కేకల నడుమ ఉద్రికంగా మారటంతో అధికారుల సమాచారం మేరకు పోలీసులు చేరుకున్నారు. ఇరువర్గాల కు సర్దిచెప్పారు. ఈ విచారణ ను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరీ పరిశీలించారు.

# రీ-పోస్టుమార్టం చేయాలని బాధితుల డిమాండ్



**ఖమ్మం సిటి, ఫిబ్రవరి10, మహా:** ముదిగొండ మండలం ముత్తారానికి చెందిన గొల్లమూడి కేశవ (22) అనుమానాస్పద రీతిలో మరణించాడని, దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్తులు సోమ వారం ఖమ్మం కొత్త కలెక్టరేట్ సమీపంలోని ధర్నా చౌక్‌లో ఆందోళన చేపట్టారు. కేశవ డిసెంబర్ 25న రాత్రి ఇంట్లో ఉరి వేసుకుని కనిపించాడని, అయితే ఇది సహజ మృతి కాదని, ఎవరో హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించారని సోదరి స్వప్న, కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జేసీ ప్రభాకర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కేశవ స్థానికంగా లంజపల్లి హారిక అనే యువతితో ప్రేమలో ఉన్నాడని, ఇద్దరూ పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నారని, కానీ అమ్మాయి తల్లిదండ్రులు దీనికి వ్యతిరేకంగా ఉండడంతో, పథకం ప్రకారమే హత్య జరిగి ఉండొచ్చని కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేశారు. క్రిస్మస్ రోజున రాత్రి 12 నుంచి ఒంటి గంట మధ్య కరెంట్ కోత ఏర్పడిందని, ఇదే సమయంలో హత్య జరిగి ఉండవచ్చని వారు పేర్కొన్నారు.

## పరీక్ష పే చర్చకు ఖమ్మంలో విశేష స్పందన



**ఖమ్మం సిటి, ఫిబ్రవరి 10, మహా:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహించిన "పరీక్ష పే చర్చ" కార్యక్రమానికి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా విశేష స్పందన లభించింది. జిల్లా నలుమూలల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రధానమంత్రి ప్రసంగాన్ని ఆసక్తిగా వీక్షించారు. ప్రత్యేకంగా ఖమ్మం కేంద్రీయ విద్యాలయంలో యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ప్రసారం ఏర్పాటు చేయగా, విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై ప్రధానమంత్రి సందేశాన్ని ఆలకిం చారు.

## తెలంగాణలో గిరిజన హోమ్ స్టేలకు కేంద్రం ప్రోత్సాహం



**ఖమ్మం సిటి, ఫిబ్రవరి 10,మహా:** తెలంగాణలో గిరిజన హోమ్ స్టేలను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి సోమవారం లోక్ సభలో ప్రశ్నించారు. స్వదేశ్ దర్శన్ పథకం కింద గిరిజన గ్రామాల్లో హోమ్ స్టేలను ఏర్పాటు చేసేందుకు నిధులు మంజూరు చేయాలా? హోమ్ స్టే యజమానులకు శిక్షణ అందించాలా? అని కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు.

# ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిపిఐ శ్రేణులు సిద్ధంగా ఉండాలి..!

**ఖమ్మం రూరల్,ఫిబ్రవరి 10,మహా :** స్థానిక సంస్థ ఎన్నికలు ఎప్పుడు వచ్చిన ఎర్రజెండాను ఎగరవేసేందుకు సిపిఐ శ్రేణులు సిద్ధంగా ఉండాలని ఆ పార్టీ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా కోరారు. సోమవారం ఖమ్మం రూరల్ మండలం ఎంవి,పాలెం గ్రామంలోని సిపిఐ పార్టీ సీనియర్ నాయకుడు మాధవరావు నివాసంలో మండల సమితి సమావేశాన్ని ఎదులాపురం సొసైటీ డైరెక్టర్ పాసంగుల చంద్రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మౌలానా మాట్లాడారు... మండల పరిషత్ ఎన్నికలు మొదలైన నాటి నుంచి అధ్యక్ష పదవిని సిపిఐ పార్టీ ఎక్కువ కాలం కైవసం చేసుకున్నట్లు తెలిపారు . ఈసారి కూడా మిత్రపక్షాల సహకారంతో ఎర్రజెండాను ఎగరవేసేందుకు శ్రేణులు సమయత్తం కావాలన్నారు . ఖమ్మం రూరల్ మండలంలో బలీయమైన శక్తిగా ఉన్న సిపిఐ పార్టీని బలహీనపరచటానికి అనేక కుయుక్తులు పని కనుమరుగయ్యారన్నారు. శ్రీరామ లక్షలాంటి నాయకత్వం సిపిఐ పార్టీకి అండగా ఉందని మనకు బలం ఉన్న ప్రతి చోట పోటీ చేయాలని దిశా నిర్దేశం చేశారు.

# సామాజిక సేవకు పునరంకితం

**శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ఆదివాసీ సేవలకు ముందుండే విభాగం**

- చర్ల మండలంలో పుట్టగొడుగుల పెంపకానికి సాంకేతిక సహాయం
- సరిహద్దు గ్రామాల అభివృద్ధికి సీఆర్పీఎఫ్ ప్రత్యేక ప్రాధాన్యం
- చెన్నాపురం క్యాంప్‌లో వైద్య సేవలు
- సీఆర్పీఎఫ్ కమాండెంట్ సంతోష్ సింగ్ చౌహాన్

**చర్ల , ఫిబ్రవరి 10, మహా:** శాంతి భద్రతలను పర్యవేక్షిస్తూనే సామాజిక సేవకు పునరంకితమై పని చేస్తుందని సీఆర్పీఎఫ్ 81 బెటాలియన్ రెండో కమాండెంట్ సంతోష్ సింగ్ చౌహాన్ అన్నారు. సోమవారం చర్ల మండలంలోని చెన్నాపురం బేస్ క్యాంప్‌లో జరిగిన సివిక్ యాక్షన్ ప్రోగ్రాంలో ఆదివాసీ ప్రజలకు పుట్టగొడుగుల పెంపకానికి సంబంధించిన సామాగ్రిని పంపిణీ చేశారు. అనంతరం క్యాంపు ఆవరణలో ఏర్పాటు చేసిన నాలుగు చక్రాల వాహనాల డ్రైవింగ్ సెంటర్‌ను ప్రారంభించి, స్థానిక ఆదివాసీ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించేం దుకు ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు. సీఆర్పీఎఫ్ ఎల్లప్పుడూ సరిహద్దు ప్రాంతాల ఆదివాసీ ప్రజలకు అండగా ఉంటుందని, వారి అభివృద్ధి కోసం ప్రత్యేకంగా పనిచేస్తుందని ఆయన తెలిపారు. సీఆర్పీఎఫ్ 81 బెటాలియన్ కమాండెంట్ మనీష్ కుమార్ మీనా మార్గదర్శకత్వంలో ఇప్పటికే అనేక గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, విద్యా, వైద్య సేవలను అందించామని వివరించారు. ఆదివాసీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిం చేందుకు సీఆర్పీఎఫ్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని, ముఖ్యంగా చెన్నాపురం క్యాంప్‌లో ఏర్పాటు చేసిన ఆసుపత్రిలో 24 గంటల వైద్య సేవలు అందుబాటులో ఉంటా యని తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ పి. సురేష్, సీఆర్పీఎఫ్ జవాన్లు, వివిధ గ్రామాల ఆదివాసీలు పాల్గొన్నారు.






## అంగరంగ వైభవంగా ఇరుముడి కార్యక్రమం

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 10 మహా:** మండలం లోని కొత్తకొత్తూరు శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయం లో శ్రీ లక్ష్మి తిరుపతమ్మ తల్లి అమ్మవారి ఇరుముడి కార్యక్రమం సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మంగాపురంతండా, కొత్తకొత్తూరు, తిరుమలాపురం గ్రామాలకు చెందిన 25 మంది మాలధారణ భక్తులు 41 రోజుల పాటు దీక్ష చేశారు. గురుస్వామి పులిపాటి శ్రీనివాసరెడ్డి స్వామి భక్తులకు ఇరుముడి కట్టారు. భక్తులు ఆటా, పాటలతో సందడి చేశారు. దేవాలయంలో అమ్మవారి కి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, కొత్తకొత్తూరు మాజీ సర్పంచ్. వల్లాల రాధాకృష్ణ, కాంగ్రెస్ మండల నాయకురాలు చెరువు స్వర్ణ. గ్రామస్తులు రావెళ్ల కోటేశ్వరరావు, నరసింహారావు, ఉపేందర్రెడ్డి, సైదులు, శ్రీను తదితరులు పాల్గొన్నారు..

## దయాకర్ రెడ్డికి గజమాలతో ఘన సన్మానం



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 10 మహా:** రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా నేలకొండపల్లి మండల నాయకులు ఘనంగా సన్మానించారు. ఖమ్మం క్యాంపు కార్యాలయం లో సోమవారం పుట్టిన రోజు వేడుకలను నిర్వహించారు. మండలానికి చెందిన పలువురు కేక్ లు కట్ చేసి గజమాలతో శుభాకాంక్షలు తెలిపారు.

FOLLOW: @ANNTELUGU
11-2-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



# ఫోటోగ్రఫీ భవిష్యత్తు - సాంకేతికత మేళవింపు కీలకం

## సామాజిక మాధ్యమాల్లో ఫోటో ప్రభావం - మేయర్ నీరజ

**ఖమ్మం సిటి, ఫిబ్రవరి 10, మహా:** ఫోటోగ్రఫీ రంగం నిత్య నూతన సాంకేతికతలతో అభివృద్ధి చెందుతూ సామాజిక మాధ్యమాల్లో అత్యంత ప్రభావవంతమైన హస్తకళగా మారిందని మేయర్ పూనకొల్లు నీరజ అన్నారు. ఖమ్మం జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార వేడుక భక్త రామదాసు కళాక్షేత్రంలో వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ "ఫోటోగ్రఫీ కేవలం ఒక శాస్త్రం కాదు, జ్ఞాపకాలను సజీవంగా ఉంచే ఒక శక్తివంతమైన సాధనం. వర్తమానం ఒడిసిపట్టి భవిష్యత్తుకు అందించే కాలజ్ఞానం" అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వై.హనుమంతరావు, కార్పొరేటర్ కమర్తపు మురళి, రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే హుస్సేన్, కోశాధికారి మాధవరెడ్డి, రాష్ట్ర నాయకులు రాపర్తి శ్రీనివాస్ గౌడ్, కన్నె గుండ్ల అశోక్, నాగరాజు దేవర, ఎడిట్ పాయింట్ రమేష్, జిల్లా అధ్యక్షులు మరగాని వెంకట్, పిన్ని కనకారావు, తిరుపతిరావు, కే. రఘు, కేఎస్. బాబా, అన్ని మండలాల పిఎస్టీలు, జిల్లా శాశ్వత సభ్యులు పాల్గొన్నారు. నూతన కార్యవర్గ ప్రతినిధులు బాధ్యతలు స్వీకరించగా, ఫోటోగ్రఫీ రంగాన్ని మరింత బలోపేతం చేయాలని, ఆధునిక సాంకేతికతను వినియోగించుకుని కొత్త పుంతలు తొక్కాలని తీర్మానించారు. సామాజిక మాధ్యమాల్లో ఫోటో గ్రాఫర్ల పాత్ర మరింత పెరిగిందని, వీరి సేవలు సమాజానికి అద్భుతమైన సంస్కృతి గవాక్షంగా మారాలని పేర్కొన్నారు. ఫోటోగ్రఫీ కళను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు అనేక కార్యక్రమాలను చేపట్టాలని, ఫోటోగ్రాఫర్లు తమ నైపుణ్యాన్ని పదును పెట్టుకోవాలని నూతన నాయకత్వం హామీ ఇచ్చింది.



# అందని పశు వైద్యం

**మధిర, ఫిబ్రవరి 10, మహా:** మధిర మండల పరిధిలోని ఇల్లూరు పశు వైద్యశాలలో వి ఎల్ వో గా విధులు నిర్వహిస్తున్న వ్యక్తి త్రిపత్రాభినయానికి పాత్రధారి సూత్రధారిగా ఉన్నాడు. ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ ప్రైవేటుగా గ్రామాల్లో పశువులకు వైద్యం నిర్వహిస్తూ డబ్బులు దండిగా గుంజుతున్నాడు.. ఎవరైనా పశువుల యజమానులు తమ పశువులకు జబ్బు చేసిందని ఫోన్ చేస్తే నేను ఖమ్మంపాడు గ్రామంలో డిప్టేషన్ కొరకు పని చేస్తున్నట్లు చెప్తూ ఉంటాడు. ఖమ్మంపాడు లో ఎవరైనా పశువులకు జబ్బు చేసిందని సంప్రదించాలని చూస్తే నేను పని చేసేది ఇల్లూరు లోనే అని మోసపూరితమైన కబుర్లు చెబుతూ ఉంటాడు మొత్తానికి అతనికి కావాల్సింది డబ్బులు.. ఆ తర్వాత గ్రామాలకు వెళ్లి పశువులకు వైద్యం నేపథంతో రైతుల నుండి డబ్బులు గుంజుతున్నట్లు పలు గ్రామాల్లో ఆరోపణలు ఉన్నాయి. దీనికి తోడు సేవా కార్యక్రమాలు అంటూ విధులు నిర్వహించవలసిన సమయంలో కూడా విధులు గాలికి వదిలేసి సొంత పనుల్లో బిజీగా ఉండడాన్ని ప్రజల ఖండిస్తున్నారు. పశువులకు వైద్యం చేయకుండా కాలం వెల్లబుచ్చుకుంటూ సొంత ప్రయోజనాల కోసమే పనిచేస్తున్న వ్యక్తిపై ఉన్నత అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జంతు ప్రేమికులు కోరుతున్నారు.

## ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో టీవిఎం ఉన్నత పాఠశాల విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ

**మధిర, ఫిబ్రవరి 10, మహా:** సోమవారం ఖమ్మంలోని జిల్లా సైన్స్ మ్యూజియం(పాత డిఇఓ ఆఫీస్) నందు నిర్వహించిన 10వ తరగతి ఫిజికల్ సైన్స్ జిల్లా టాలెంట్స్ నందు మధిర టీవీఎం ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు తెలుగు, ఇంగ్లీష్ మీడియం రెండు విభాగాల నందు జిల్లా మొదటి స్థానం సాధించడం జరిగింది.మండల స్థాయిలో చక్కగా రాణించి, జిల్లా స్థాయికి ఎంపిక కావడమే కాక జిల్లా స్థాయిలో మధిర పేరు ప్రఖ్యాతులు ఇనుమడింప చేసే విధంగా చక్కగా రాణించిన చింతోజు సాయి గౌతమ్, షేక్ సిరాజ్ లను మండల విద్యాశాఖాధికారి వై ప్రభాకర్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అంతేకాక చక్కని శిక్షణ అందించి జిల్లాస్థాయిలో మొదటి స్థానం సాధించేలా కృషి చేసిన ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు వై శ్రీనివాసరావును, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు అహ్మద్ ఖాన్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



# శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయ కార్యవర్గం ఎన్నిక

**భద్రాచలం , ఫిబ్రవరి 10, మహా:** భద్రాచలం శ్రీ షిర్డీ సాయిబాబా సేవా సమితి (సాయి బాబా ఆలయం) నూతన కమిటీ ఎన్నికల లో అధ్యక్ష మరియు కోశాధికారి పదవులు ఏకగ్రీవం కాగా ప్రధాన కార్యదర్శి పదవికి అబ్బినేని శ్రీనివాసరావు మరియు కుంచాల రమేష్ పోటీ పడగా అబ్బినేని శ్రీనివాసరావుని 9 మంది బలపరిచారు కుంచాల రమేష్ ను ఎవరూ బలపరచలేదు. అబ్బినేని శ్రీనివాసరావును ప్రధాన కార్యదర్శి ఎన్నికను ధృవీకరించినట్లు ఆలయ కమిటీ ఎన్నికల అధికారి కురిచేటి శ్రీనివాసరావు తెలిపారు. అధ్యక్షులుగా కొమ్మనాపల్లి ఆదినారాయణ,ప్రధాన కార్యదర్శిగా అబ్బినేని శ్రీనివాసరావు,కోశాధికారిగా గొర్ల వెంకటేశ్వరరావు,గౌరవ అధ్యక్షులు మరియు ముఖ్య సలహాదారుగా కురిచేటి శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షులుగా తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి, ఉపాధ్యక్షులుగా మాగంటి శ్రీనివాసవరప్రసాద్, కొమ్మనాపల్లి వెంకటరమణ,సహాయ కార్యదర్శి గా మందరపు లక్ష్మీ నాగరాజు ఎన్నిక అయ్యారు.



# హ్యాపీ బర్త్ డే దయన్న

**కూసుమంచి, ఫిబ్రవరి 10,మహా:** రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యక్తిగత సహాయకులు, ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా ఆయన వేడుకలు జరుపుకున్నారు. కూసుమంచి మండలంలోని ముఖ్యనాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. కేక్ లు కట్ చేసి, స్వీట్లు పెట్టి దయాకర్ రెడ్డికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. కొన్ని చోట్ల అన్నదానాలు చేయగా, మరికొన్ని చోట్ల పేదలకు పండ్లు, బ్రెడ్లు పంపిణి చేశారు. దయాకర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖమ్మం క్యాంప్ కార్యాలయానికి వెళ్ళి దయాకర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన్ను ఘనంగా సన్మానించి, జీళ్ళచెరువు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం పోటో జ్ఞాపికను అందించారు.

# హద్దు రాళ్లు తొలగించండి

**ఖమ్మం సిటి , ఫిబ్రవరి 10, మహా:** ఖమ్మం అర్బన్ మండలంలోని మల్లెమడుగు రెవెన్యూ గ్రామంలో సర్వే నంబర్లు 315, 317 కింద ఉన్న "గ్రామ సమూహి" భూమికి సంబంధించిన వివాదం ముదిరింది. మొత్తం 23 ఎకరాలు 22 గుంటలు విస్తీర్ణం కలిగిన ఈ భూమిపై హైదరాబాద్ ఉన్నత న్యాయస్థానం డబ్ల్యూపీ నెంబర్ 34020/2023 కింద స్టేటస్ కో కొనసాగించాలని స్పష్టం చేసినప్పటికీ, కొంతమంది అక్రమంగా హద్దు రాళ్లు పాతినట్లు గుర్తించారు. ఈ పరిస్థితిపై ఖమ్మం ఆర్డీవో నరసింహారావు స్పందిస్తూ, రెండు రోజుల్లో హద్దు రాళ్లను తొలగించాలని సోమవారం అధికారిక ప్రకటనలో పేర్కొన్నారు. లేదంటే, చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సర్వే నెంబర్లకు సంబంధించిన హద్దు మార్పులను అనుమతించబోమని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం భూమి హక్కులను కాపాడేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.



# ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కింద పడి డ్రైవర్ మృతి

**ఎర్రుపాలెం, ఫిబ్రవరి 10,మహా:** మండల పరిధిలో లోని మీనవోలు గ్రామ సమీపంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ డ్రైవర్ తాను నడిపే ట్రాక్టర్ కింద పడి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. ఎస్సై పి.వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ఎన్టీఆర్ జిల్లా, మైలవరం కి చెందిన వేముల లక్ష్మయ్య (45). సోమవారం ఉదయం ట్రాక్టర్ నడుపుకుంటూ ఎర్రుపాలెం నుండి మధిర వెళ్లే క్రమంలో మీనవోలు సమీపంలో ట్రాక్టర్ అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న మట్టి కుప్పను ఎక్కడంతో డ్రైవింగ్ సీట్లో ఉన్న లక్ష్మయ్య ఎగిరి కింద పడటంతో ట్రాలీ టైర్ తన మీదగా పోవడంతో వెంటనే అక్కడికక్కడే మృతి చెందాడని మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారన్నారు,కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.





మహా పత్రిక
ANN తెలుగు

## క్రికెట్ పోటీలను ప్రారంభించిన మడత

**ఇల్లెందు, ఫిబ్రవరి10, మహా:** ఇల్లందు పట్టణంలో పరశురాం యూత్ ఆర్ అండ్ ఆర్ కాలనీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఖమ్మం వరంగల్ నల్గొండ ఉమ్మడి జిల్లాల బొగ్గుట ప్రీమియర్ లీగ్ కే కే ట్రోఫీ క్రికెట్ టోర్నమెంటు మూడవ రోజు భాగంగా సోమవారం రెండు జట్ల మధ్య టాసు వేసి టోర్నమెంట్నును ఇల్లందు మాజీ మున్సిపల్ వైస్ చైర్పర్సన్ మడత వెంకట్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మడత మాట్లాడుతూ క్రీడలు ఆడటం ద్వారా స్నేహ భావం పెరుగుతుందని అంతే కాకుండాశారీరకంగా,మానసికంగా ఉల్లాసంగా వుంటారని అన్నారు.వారితోపాటు మడత అభిమానులు ఏక్తా హౌస్ టీం సభ్యులు క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## టియుసిఐ భద్రాద్రి కొత్తగూడెంజిల్లా మహాసభను జయప్రదం చేయండి



**టియుసిఐ, భద్రాద్రి కొత్తగూడెం:** జిల్లా ప్రధమ మహాసభ ఈనెల 16న కొత్తగూడెంలోని ఉర్దూగర్, ఫంక్షన్ హాల్లో జరుగుతుందనీ ఈమహాసభను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం ఇల్లందు, సింగరేణి సీఎస్పీ రైల్వే ట్రాక్, రైల్వే కాంట్రాక్టు కార్మికుల మస్టర్ అడ్డవద్దా పిఎస్ సిడబ్ల్యూయు బ్రాంచ్ కార్యదర్శి కొత్తపల్లి రఘు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ, రైల్వే కాంట్రాక్టు కార్మికులు గత మూడు దశాబ్దాలుగా రైల్వే ట్రాక్లో బతుకులు బుగ్గి చేసుకొని, ఎండలో వానలో చలిలో ఎండుతూ వణుకుతూ తడుస్తూ సింగరేణి వాగిన్ల ద్వారా కోల్ ట్రాన్స్పోర్ట్ చేసే దాంట్లో ఎప్పటికప్పుడు ట్రాక్లు మరమ్మత్తు చేస్తూ, వాగిన్లకి ఇబ్బంది లేకుండా ఎంత పనైనా కార్మికులు సమానంగా కొలతలు పెట్టుకొని భాగాలు పంచుకొని తమ ఇంటి పనిగా పనిచేస్తున్న కీలకమైన విభాగంలో కార్మికులకు ప్రభుత్వాలు మారిన పర్మినెంట్ లేకపోయిందన్నారు.

## ఎస్అండ్పీసీ నూతన కార్యవర్గం పరిచయం



**ఇల్లెందు ఫిబ్రవరి 10, మహా:** ఎఐటియుసి అనుబంధ సింగరేణి కాలరిస్ వర్కర్స్ యునియన్ ఆద్వర్యంలో ఇల్లందు ఎస్ అండ్ పీసీ కి ఏన్నికైన నూతన కార్యవర్గాన్ని డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య బ్రాంచ్ కార్యదర్శి యండి నజీర్ అహ్మద్ లు ఇల్లందు ఎస్ అండ్ పీసీ ఎస్ ఎస్ ఓ అంజీరెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి నూతన కమిటీ ని పరిచయ కార్యక్రమం నిర్వహించారు తొలుత ఎస్ అండ్ పీసీ నందు కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు నూతనంగా ఎన్నికైన కమిటికి శు భాకాంక్షలు తెలిపారు కమిటీ కార్మికుల సమస్యలపై నిత్యంస్పందించాలనిభాధ్యతా యుతంగ పనిచేయాలని వారు సూచించారుని ఫిట్ కార్యదర్శి తొ పాటు పదకొండు మంది పిట్ డెలిగెట్స్ ను ఎన్నుకునట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో, ఆర్గనైజింగ్ కార్యదర్శి కొరిమి సుందర్, దాట్ల వేంకటేశ్వర్లు, టి కామరాజు, రామస్వామి, హూసేన్, ఎస్ రవి, సురేష్ బాబు, నజీరుద్దిన్, ఎస్ తిరుపతి, జమీల్, వాసం వేంకటేశ్వర్లు, పాపారావు,ఆర్ జగదీష్ పాల్గొన్నారు.

## సింధు హాస్పిటల్ ప్రారంభించిన ఎమ్మెల్యే



**భద్రాచలం , ఫిబ్రవరి 10, మహా:** పట్టణంలోని బ్రిడ్జి రోడ్డునందు నూతనంగా ఏర్పాటు చేసిన సింధు చెవి,ముక్కు ,గొంతు, స్కిన్ మరియు జనరల్ హాస్పిటల్ ను ఎమ్మెల్యే వెంకట్రావు సోమవారం ప్రారంభించారు. అనంతరం డాక్టర్స్ ఒ.పి కన్సల్టేషన్ రూం లను ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ పి.రాజశేఖర్ , డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి , జనరల్ వార్డ్ లను డాక్టర్ అక్కినేని లోకేష్ , ఫార్మసీ ను కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ జిల్లా సెక్రెటరీ పరిమి సోమశేఖర్ లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ నిర్వాహకులు ఈ ఎన్ టీ సర్జన్ డాక్టర్ మహమ్మద్ పాషా , డాక్టర్ ఉదయ్ , డాక్టర్ ఎల్ సురేష్ కుమార్,కంటి వైద్యులు డాక్టర్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం జిల్లాలో అక్రమ కట్టడాల తొలగింపు



**కొత్తగూడెం, ఫిబ్రవరి 10,మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారులు సోమవారం తెల్లవారుజామున అనుమతుల్లేని అక్రమ కట్టడాలపై మెరుపు చర్య చేపట్టారు. చుంచుపల్లి మండలంలోని సారయ్య కాలనీలో 600 గజాల భూమిలో నిర్మించిన మూడు అక్రమ కట్టడాలను జేసిబీలతో కూల్చివేశారు. కోర్టు పరిధిలో వివాదాస్పదంగా ఉన్న భూమిపై అనుమతులు లేకుండా కొందరు నిర్మాణాలు చేపట్టడంతో, బాధితుల ఫిర్యాదు మేరకు జిల్లా యంత్రాంగం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ భూమిపై కేసు నడుస్తున్నప్పటికీ, పంచాయతీ అధికారులు అనేకసార్లు నోటీసులు జారీ చేసినా అక్రమ కట్టడాల యజమానులు పట్టించుకోలేదు. దీంతో బాధితులు నేరుగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్‌కు ఫిర్యాదు చేయగా, కలెక్టర్ వెంటనే స్పందించారు. రెవెన్యూ, పోలీస్, పంచాయతీ శాఖల సమన్వయంతో అధికారులు తెల్లవారుజామునే ఆ ప్రాంతానికి చేరుకొని జేసిబీలతో అక్రమ కట్టడాలను కూల్చివేశారు.

### ఆక్రమదారులకు హెచ్చరిక

అక్రమ నిర్మాణాల తొలగింపుతో స్థానికంగా ఉద్రిక్తత నెలకొన్నా, పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. బాధితులు జిల్లా కలెక్టర్ చర్యలపై హర్షం వ్యక్తం చేస్తూ, అక్రమ నిర్మాణాలను అడ్డుకునేందుకు ప్రభుత్వం మరింత కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేస్తున్నారు. అధికారుల తాజా చర్యతో అక్రమ కట్టడాల యజమానులకు గట్టి హెచ్చరికగా మారింది.

### అధికారుల స్పష్టం

జిల్లాలో అనుమతుల్లేని నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని, ప్రభుత్వ భూములు ఆక్రమించినా లేదా కోర్టు పరిధిలో ఉన్న భూములపై అక్రమంగా కట్టడాలు నిర్మించినా కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. భవిష్యత్తులో ఇటువంటి అక్రమ కట్టడాలపై నిఘాను మరింత పెంచి, అంగడాల్లో, రహదారుల పక్కన, ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు సాగనివ్వబోమని స్పష్టం చేశారు.

## విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



**బోనకల్, ఫిబ్రవరి 10, మహా:** మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల,జూనియర్ కళాశాలలో జరిగిన న్యాయ చైతన్య అవగాహన సదస్సులో మధిర జూనియర్ సివిల్ జడ్జి కార్తీక్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ బాలికలకు పోక్సో చట్టం, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి టెన్త్,ఇంటర్ విద్యార్థినీలకు వివరించారు.పౌష్టికరమైన ఆహారం తీసుకోవాలన్నారు.మంచిగా కష్టపడి,ఇష్టంతో చదవాలన్నారు. విద్యార్థులు సమయ భావాన్ని కలిగి ఎలా చదవాలో ముఖ్యమైన పాయింట్స్ గురించి తెలియజేశారు.పాఠశాల సిబ్బందిని అభినందించారు.అనంతరం వంట గది, డైనింగ్ హాల్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ సభ్యులు కోట వెంకట్,కన్నెపోగు వెంకటేశ్వర్లు (కే.వీ.ఆర్),ప్రిన్సిపాల్ పద్మావతి,కోర్టు సిబ్బంది వెంకన్న, మల్లేశం,ఉపాధ్యాయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సమాజ అభివృద్ధిలో కీలకంగా ఉండాలి

**మధిర, ఫిబ్రవరి10,మహా :** సమాజ అభివృద్ధిలో కమ్మ మహాజన సంఘం కీలకంగా ఉండాలని భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా ఉండేలా సంఘం పనిచేయాలని టీడీపీ సీనియర్ నాయకులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం పేర్కొన్నారు. ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన కమ్మ మహాజన సంఘం నూతన కమిటీ సోమవారం ఆయనను మర్యాద పూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా రామనాథం మాట్లాడుతూ కమ్మ సంఘానికి మంచి పేరు ఉందని, సేవా కార్యక్రమాలు ఎక్కువగా చేపట్టడం ద్వారా దానిని మరింత ముందుకు తీసుకువెళ్లాలన్నారు. భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా ఉండేలా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు కొల్లు రఘు, సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి చావా రాము, జాయింట్ సెక్రెటరీ వజ్జా శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులు కోలేటి నవీన్, పోతినేని భూమేశ్వర్ పాల్గొన్నారు.

